నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

శుక్రవారం 8 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 8, 2023

MEDAK

పేజీలు : 8
PAGES




పొన్నం ప్రభాకర్ | దామోదర రాజనర్సింహ

# ఇద్దరికి అమాత్యయోగం

## ఉమ్మడి జిల్లా నుంచి మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ నేతలు

- సంగారెడ్డి జిల్లా నుంచి దామోదర రాజనర్సింహ
- సిద్దిపేట జిల్లా నుంచి పొన్నం ప్రభాకర్
- ప్రజా సమస్యలపై దృష్టి సారించాలంటున్న జనం

8

రాష్ట్ర మంత్రివర్గంలో ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు కాంగ్రెస్ సీనియర్ నేతలకు చోటుదక్కింది. సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం నుంచి దామోదర రాజనర్సింహ, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన విషయం తెలిసిందే. గురువారం ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో దామోదర రాజనర్సింహకు వైద్యారోగ్యశాఖ, పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ శాఖలు కేటాయించారు. ఆరు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

– సిద్దిపేట, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మిట్టపల్లిలోని పప్పు, పసుపు, కారం యూనిట్ల నిర్వాహకులతో మాట్లాడుతున్న సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్

- సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్
- సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో మహిళలు నడిపిస్తున్న యూనిట్ల సందర్శన

8



# ఆరోగ్యం పైలం!

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

మధ్య పేజీల్లో..

- చలికి వణికిపోతున్న ప్రజలు
- చిన్నారులు, వృద్ధులపై తీవ్రప్రభావం
- ముందస్తు జాగ్రత్తలతో ఉపశమనం
- వాహనదారులారా.. పొగమంచుతో జాగ్రత్త..!



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

# అధైర్యపడొద్దు ధైర్యంగా ఉండండి

## బీఆర్ఎస్ కార్యకర్తలకు మాజీమంత్రి హరీశ్‌రావు భరోసా

- సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో సందడే.. సందడి
- ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా సిద్దిపేటకు
- వరుసగా ఏడోసారి సిద్దిపేట నుంచి విజయం సాధించడంపై హర్షం
- పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

8

ఎవరూ బాధపడొద్దు... ధైర్యంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలతో క్యాంపు కార్యాలయం సందడిగా మారింది. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, చిన్నకోడూరు, సిద్దిపేట అర్బన్, రూరల్, సిద్దిపేట మున్సిపాలిటీ, నారాయణరావుపేట మండలాలతో పాటు గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా సిద్దిపేటకు వచ్చిన హరీశ్‌రావును కలిసి పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎవరూ అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు బీఆర్ఎస్ కార్యకర్తలకు భరోసా కల్పించారు. వరుసగా సిద్దిపేట నుంచి ఏడోసారి విజయం సాధించడంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. – సిద్దిపేట, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# యువ రైతుకు అవార్డు



ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల మీదుగా మిలీనియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకుంటున్న యువ రైతు ఇంద్రసేనారెడ్డి

- వీఎస్ఐ-21121 రకం చెరుకు పంట సాగు
- అధిక దిగుబడి సాధించిన మామిడ్డి గ్రామరైతు ఇంద్రసేనారెడ్డి
- మిలీనియర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు అందజేసిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్

6